








నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

మంగళవారం10, జూన్, 2025

**కొత్తగూడెం ఆర్సీ ,సూర్య (మేజర్ న్యూస్ ) -** అభివృద్ధి చేస్తా... చేసి చూపిస్తా... కొత్తగూడెం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతా అని ప్రగల్భాలు పలికిన ఆ నాయకుడు ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కి అడ్డుపడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న వారిపై 'లా' లో లొసుగులు వెతుకుతూ కోర్ట్‌లలో కేసులను మోపుతూ కాలయాపన చేస్తున్నాడని మేధావులు ఆరోపిస్తున్నారు. రెండు పర్యాయలు తనకు పోటీ వచ్చిన వారి విజయాలను జిర్నించుకోలేక కోర్టుల ద్వారా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు తన రాక్షసానందంలో విహారిస్తున్నాడని, ప్రజా క్షేత్రంలో ప్రజలచే గతంలో ఎన్నుకోబడి ప్రస్తుతం నియోజకవర్గ అభివృద్ధి కుంటూపడేలా చేయడం ఆ నాయకుడు ఔన్నత్యనికి పరాకాష్టగా పరిణవిల్లుతుందంటున్నారు కొత్తగూడెం ప్రజలు . తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఏడాది చివరిలో జరిగాయి.

- "లా " లో లొసుగులు వెతుకుతూ..! కోర్టు లో కేసులు మోపుతూ..!
- అపజయాన్ని జిర్నించుకోడు... అధికారంలో ఉన్నవారిని వేదించక మానడు..!
- అభివృద్ధికి అడ్డుపడుతూ... ఆయన ఏం సాధిస్తాడు..!

వివరాలు 2 లో..

# నాయకుడా...?
# నటనాపరుడా...?



- సిపిఐ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ
- అధిక సంఖ్యలో పాల్గొన్న సిపిఐ కార్యకర్తలు

## ప్రజా క్షేత్రంలోనైనా, న్యాయస్థానంలోనైనా
# కూనం నేనిదే గెలుపు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పై వేసిన అనర్హత పిటిషన్ గత కొంతకాలంగా హైకోర్టులో సాగిన వాదోపవాదాలు తుది తీర్పు సోమవారం హై కోర్ట్ అనర్హత పిటిషన్ డిస్మిస్ చేయడంతో సోమవారం ఈ ఉత్కంఠకు తెర పడటంతో ఒక్కసారిగా కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఊపిరి పీల్చుకొని, ఆనందోత్సవము లో మునిగిపోయారు. సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి సోమవారం విజయహెూత్సవ ర్యాలీ నిర్వహించారు.

2లో


# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి





7లో



- రాబోయే సంవత్సర కాలానికి గౌడ సంఘ కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలి
- దేశానికి ఆదర్శంగా నిలిచేలా కుల సర్వే నిర్వహణ
- గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం., రాష్ట్ర మంత్రులు పొన్నం, పొంగులేటి

# ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నాం

### డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు




**ఖమ్మం, సూర్య బ్యూరో జూన్ -09 :** ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రఘునాథపాలెంలో నిర్మించనున్న గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏర్పాటు చేసిన సభలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

3లో

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి




- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి
- జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి
- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క

2లో

# నాయకుడా...? నటనాపరుడా...?

మొదటి పేజీ తరువాయి

ఆ సమయంలో ఫారం 26 ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు వెల్లడించలేదంటూ కొత్తగూడెంకు చెందిన నందూలాల్ అగర్వాల్ ఆరోపించారు. ఆ క్రమంలో ఎమ్మెల్యే కూనంనేని ఎన్నికను సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిట్నరింగ్ అధికారికి సమర్పించిన ఫారం 26 అఫిడవిట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కూనంనేని సాంబశివరావు తన భార్య పేరు పేర్కొనలేదని, అలాగే లైసెన్స్‌డ్ నోటరీతో అఫిడవిట్ రూపొందించలేదంటూ తన దాఖలు చేసిన పిటిషన్‌లో నందూలాల్ అగర్వాల్ స్పష్టం చేశారు.అయితే నందూలాల్ వేసిన పిటిషన్‌ను క్వాష్ చేయాలంటూ తొలుత తెలంగాణ హైకోర్టును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశ్రయించారు. కానీ నందులాల్ పిటిషన్‌ను క్వాస్ చేయడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇదే పరంపర గతంలోనూ 2018 ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన అఫిడవిట్, ఫారమ్ 26లో వనమా వెంకటేశ్వరరావు తన సతీమణి పేరు మీద ఉన్నటువంటి పూర్తి ఆస్తి వివరాలను వెల్లడించలేదని, ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 125%ూ%ని ఉల్లంఘించారని ఈ నాయకుడు తన పిటిషన్‌లో ఆరోపించారు. అభ్యర్థి, వారి కుటుంబ సభ్యుల ఆస్తులు, అప్పుల వివరాలు, అలాగే అభ్యర్థిపై ఉన్న క్రిమినల్ కేసులు అఫిడవిట్‌లో ఉన్నాయి. తన ప్రత్యర్థి తన ఆస్తులకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను అఫిడవిట్‌లో సమర్పించలేదని ఈ నాయకుడు అప్పట్లో ఆరోపించాడు. ఎన్నికల్లో రన్నరప్‌గా నిలిచి కొత్తగూడెం ఎమ్మెల్యేగా కోర్టు ప్రకటించింది. ఈ తరహాలో అధికారం లో వున్నవారిపై కక్ష సాధింపు చర్యలను అవలంభించి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారని , విదేశాల్లో విహారుస్తూ వింత పోకడలకు పోతున్న ఆ నాయకుడి పై నియోజకవర్గ ప్రజలు మండే ఎర్రని సూర్యుడిల భగభగ మంటున్నారని తీవ్ర విమర్శలు వస్తున్నాయి . నియోజకవర్గంలో పర్యటించక పోయిన, అధికారంలో లేని పార్టీ నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రెండవ దఫా మంచి మెజారిటీ కలిపించిన ఆ నాయకుడి చర్యలకు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నమ్మిన కార్యకర్తలే కోట్ల రూపాయలు ఖర్చు చేసి విజయానికి చేరువ చేసిన పరాజయం పొందగానే వారికి కూడా మొండి చెయ్ చూపించడనే నిందలు లేకపోలేదు . ఆ నాయకుడు వేసిన కేసుల కోసం నెలల తరబడి మహా నగరాల్లో కోర్టుల చుట్టూ ప్రస్తుతం అధికారంలో ఉన్నవారు తిరుగుతూ నూతన ప్రభుత్వం వచ్చి అభివృద్ధి జరుగుతున్నా క్రమంలో కోర్టో కేసులతో అటు అభివృద్ధి చేయలేక ప్రజలు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలపెట్టుకోలేక పోతున్నామని మానసికంగా వారు నలిగిపోతునట్లు తెలుస్తుంది. మాజీ నాయకుడు ఎమ్మెల్యే బరిలో నిలబడటానికి పెట్టుబడులు పెట్టని వారిపై ఏజెన్సీ చట్టాలను వెలికి తీసి వారి భవనాలపై బినామీలతో దావాలు వేయించి వ్యక్తిగత కక్షను సాధించాడని " రావు " నిర్భాటంగానే చెప్పినట్లు తెలుస్తుంది .ఏజెన్సీ లో అభివృద్ధి చేయకూడదా అన్న నాయకుడికి ఇలాంటి లక్షణాలు కూడా ఉన్నాయా అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు .కొత్తగూడెం నియోజకవర్గంలో దాదాపు ఎన్నిక అయిన అభ్యర్థులు సుమారు ఆరు పదుల వయసులో అభివృద్ధి కోసం ఆరాటపడుతూ ఉన్నవారిపై ఇలాంటి చర్యలకు పాల్పడడం హెయమైన చర్యగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.ఏదేమైనా ఆ నాయకుడు కొత్తగూడెం లో మళ్ళీ బరిలోకి వస్తే తగిన బుద్ది చెప్పే పంపిస్తామంటున్నారు ప్రజలు .

# ప్రజా క్షేత్రంలోనైనా, న్యాయస్థానంలోనైనా కూనం నేనిదే గెలుపు







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం నుండి భారీగా కార్యకర్తలు చేరుకొని బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జై కూనం, జై సిపిఐ, నినాదాలు చేస్తూ అమరవీరుల స్థూపం దగ్గరికి చేరుకొని, స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ మీదుగా, బాబు క్యాంప్, జీవి మాల్, రజబ్ అలీ సిపిఐ కార్యాలయం మీదుగా, సూపర్ బజార్, గనేష్ టెంపుల్, ఓల్డ్ డిపో, పాల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, తిరిగి బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ... కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై వేసిన అనార్హత పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేయటాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఇటు ప్రజా క్షేత్రంలోనైనా... న్యాయ స్థానంలోనైనా కూనంనేని దే గెలుపు, ఎవరు ఎన్ని కుయుక్తులు చేసిన చివరికి న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసిన రెడ్ టైగర్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ని ఏమి చేయలేరని, దొడ్డి దారిలో వెళ్లే రాజకీయ గుండాల్లారా ఖబడ్దార్ కమ్యూనిస్టులను ముట్టుకోవాలని చూస్తే మసైపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రజలచే ఓటమి చవిచూసిన ఇలాంటి చౌకబార్ భరాజకీయాలు చేయడం మానుకోవాలని తెలిపారు. ఇకనైనా ఇలాంటి రాజకీయాలు స్వస్తి పలకలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భుఖ్య శ్రీనివాస్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, బాబు క్యాంప్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కౌన్సిలర్లు విజయ్, యూసుఫ్, సత్యానంద చారి, దుర్గ, మాచర్ల శ్రీను, ఐ ఏ ఎల్ నాయకులు భాగం మాధవరావు, ఉప్పు శెట్టి సునీల్, రత్నకుమారి, షమీం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగూడెం పాతడిపో సెంటర్‌లో కాంగ్రెస్, సిపిఐ మైనారిటీ నాయకుల సంబరాలు





అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ ఎం డి . అమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో కొత్తగూడెం పాత డిపో వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పై నందూలాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల పిటీషన్ ను తెలంగాణ రాష్ట్ర హై కోర్టు డిస్మిస్ చేసిందని. ప్రజా నాయకులు కూనంనేని సాంబశివరావు పై ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం సాంబశివరావుదే నాని సోమవారం హైకోర్టులో తీర్పే నిదర్శనం అని నయీమ్ ఖురేషి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి కరీం పాషా, ఖమర్, ఆబిద్ హుస్సేన్, బాబు జాని ఖాన్,సిరాజ్, తాజ్, అఫ్జల్, ఫైజుద్దీన్, షరీఫ్, జమాల్,మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుపై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హై కోర్ట్ డిస్మిస్ చేయడం కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు లాంటిదని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. అనర్హత పిటిషన్ డిస్మిస్పై సోమవారం అయన స్పందిస్తూ ప్రజల నియోజకవర్గ ప్రజలు ఏకపక్షంగా కూనంనేనిని కోరుకున్నారని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎమ్మెల్యేగా గెలిచినా కూనంనేని అర్హుడు కాదంటూ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నాలు జరిగాయన్నారు. ప్రజల అభిష్టానికి బిన్నంగా దొడ్డిదారిన అందలం ఎక్కాలని కుట్ర చేసిన వ్యక్తులకు కోర్టు గట్టి సమాధానం చెప్పిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడ్డంకులు తొలగిపోయాయని, భవిష్యత్తులో రెట్టింపు ఉత్సహంతో కూనంనేని ప్రజలకు సేవలందిస్తారని, నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు.

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ ) - నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు.10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూలి జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 58 వేల ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి, పాఠశాలకు అందించామని తెలిపారు. జిల్లాలో మహిళా సమాఖ్యల ద్వారా పెట్రోల్ బంక్ నిర్వహణకు రామవరం లో 12 గుంటల భూమి గుర్తించామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు మెరుగుపరిచేందుకుగాను బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్టు ఆయన వివరించారు.భద్రాద్రి జిల్లా నుండి ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గతంలోని పెద్దలు ముందు చూపుతో రాష్ట్ర నలు వైపులా నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ హిమాయత్ నగర్ లో కట్టిన గౌడ హాస్టల్ అనేక మంది మేధావులను తయారు చేసిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అటువంటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఇది భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ కు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న ఊరిలో సామాన్య కుటుంబంలో పుట్టి సమాజాన్ని ప్రభావితం చేసి రాజుగా పాపన్న గౌడ్ ఎదిగారని, గోల్కొండ కోటను కొల్లగొట్టి రాజుగా పాలించగలనని స్ఫూర్తిని అందించారని తెలిపారు. బ్రిటిష్ చరిత్ర కారుడు సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను మనందరికి అందించారని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని, ప్రజల అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వనరులు, సంపద అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలకు దామాషా పద్ధతిలో అందించాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మన తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రారంభించి, చిన్న పొరపాటు కూడా జరగకుండా కుల సర్వే అతి తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. రాష్ట్రంలో





శాస్త్రీయ బద్దంగా సర్వే చేసి శాసనసభ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపించామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా చేస్తామని ప్రకటించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు. వనరులు దామాషా పద్ధతిలో పంచే పద్ధతి భవిష్యత్తులో బడ్జెట్లో కేటాయిస్తామని, కేటాయించిన నిధులను నిష్పక్షపాతంగా ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సర కాలంలో గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నేడు గౌడ సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, మంత్రులు పొంగులేటి, తుమ్మల చెరో 50 లక్షల రూపాయలు, ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు గౌడ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గౌడ హాస్టల్ 6 కోట్ల రూపాయలతో నిర్మించామని, యాదగిరిగుట్ట దగ్గర 60 గదులతో గౌడ భవన్ ట్రస్ట్ నిర్మించిందని తెలిపారు. వేములవాడ ఆలయ సమీపంలో 45 రూములతో సత్రం నిర్మిస్తున్నామని, జోగులాంబ, కొమురవెల్లి ఆలయాల వద్ద స్థల సేకరణ జరుగుతుందని మంత్రి తెలిపారు. భద్రాచలం ఆలయం వద్ద కూడా గౌడ సత్రం నిర్మించేందుకు సహకరించాలని కోరారు. కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను చదువు వైపు కూడా ప్రోత్సహించాలని, విద్య తోటే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తాటి చెట్లు ఎక్కేవారి ప్రాణాల రక్షణ కల్పించేందుకు కాటమయ్య రక్షక కిట్ లనుపంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. వన మహొూత్సవం కార్యక్రమం క్రింద ఆదాయం సమకూర్చే తాటి, ఈత, ఖర్జూర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సీజన్ లో 40 లక్షల ఈత మొక్కలు,5 లక్షల తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని వీటిని ప్రతి ఊరిలో ప్రభుత్వ స్థలంలో కాలువల వెంబడి పెద్ద ఎత్తున నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. కుల గణన జరిగిన తర్వాత మంత్రివర్గ విస్తరణ లో వెనుకబడిన వర్గాల వారికి అవకాశం దక్కిందని మంత్రి తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.



గౌడ కమ్యూనిటీ భవనానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు ఐదు రెట్లు ఇవ్వమని కోరారని, తప్పకుండా అవసరమైతే అధికంగా కూడా తన తరపున కేటాయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనం పుట్టిన కులాన్ని గౌరవించుకొంటు, ఇతర కులాలను ఎప్పుడు కించపరిచే విధంగా ప్రవర్తించడానికి వీలు లేదని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు నాంది పలకడం సంతోషంగా ఉందని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న కొన్ని ఫంక్షన్ హాల్ లో వేడుకలు చూస్తే ఆశ్చర్యంగా ఉంటుందని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారని, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహం వంటి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వేదికగా ఉండేలా కమ్యూనిటీ హాల్స్ రాబోయే తరాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. హిమాయత్ నగర్ లో ఉన్న గౌడ సంఘ భవనం నిర్మిస్తే నేడు మనకు ఉపయోగ పడుతుందని,



అదేవిధంగా మనం నిర్మించే భవనం భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలని అన్నారు. కులవృత్తులు అంతరించి పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గౌడ వృత్తి చాలా కఠినమైన వృత్తి అని, ప్రతి రోజు సాహసోపేతంగా కుల వృత్తి నిర్వహిస్తారని తెలిపారు. మైక్రో సాఫ్ట్ సంచాలకులతో చర్చసందర్భంగా ఆయన ఇప్పటికీ వడ్రంగి పని చేస్తున్నారని తెలుసుకున్నానని, మనం ఉన్నత చదువులు చదివినప్పటికీ కులవృత్తిని నిర్లక్ష్యం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతమంది జనాభా ఉంటే అంత ఫలాలు అందాలనే రాహుల్ గాంధీ నినాదం మేరకు రాష్ట్రంలో కుల సర్వే పరిపూర్ణంగా నిర్వహించామని అన్నారు. శాస్త్రీయ బద్దంగా ఎక్కడా లొసుగులు లేకుండా కుల సర్వే చేశామని అన్నారు . మన కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చివరికి ప్రధానమంత్రి కూడా ముందుకు వచ్చి కులగనను చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత పాలకులు పేదల సంక్షేమం విస్మరించారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వెనుకబడిన కులాలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని అన్నారు. రాబోయే సంవత్సరం నాటికి గౌడ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తిచేసే బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా మంత్రులపై ఉంటుందని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ బీసీ వర్గాలకు పాలనలో సముచిత స్థానం కల్పించామని అన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో నూతన చట్టం ప్రవేశ పెట్టామని అన్నారు. గౌడ సోదరులకు కల్లు తీసే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేశామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గౌడ సంఘం సొసైటీలను తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా




తాసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందచేత

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు బిఆర్ఎస్ జిల్లా నాయకులు సంకుబాపున అనుదీప్, మాజీ ఎంపీపీ బాధవత్ శాంతి ఆధ్వర్యంలో చుంచుపల్లి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు రూ 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందన్నారు. భద్రాద్రి జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు నుండి మిగిలిన జిల్లాలకు సాగునీరు వెళ్లడానికి భద్రాద్రి జిల్లాలోని రైతులు భూములు ఇచ్చారని కానీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఆరోపించారు. ఈ సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు. గత ఎన్నికలలో అధికారం చేజిక్కించుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను 6 గ్యారెంటీలు, 420 హామీలను ప్రజలకు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటిన ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడం కాంగ్రెస్ పార్టీ మోసకారితనానికి నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు తొగరు రాజశేఖర్,పవన్ నాయక్ ప్రతాప్, రాజేష్, బొమ్మిడి శ్రీకాంత్, ముత్యాల రాజేష్, సదా మోహన్, మూడు జయరాం మందుల జయరాజ్, తేలిక శివ ,కనుకుంట్ల రవి, దీపక్, కన్ని, ఓం ప్రకాష్, గుమ్మడి సాగర్ మాజీ సర్పంచ్ పవన, రవితేజ,జాహిద్, హైమద్, షోయబ్ , నగేష్ , మనోహర్,శేఖర్, నవీన్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అలీంకో వారి సౌజన్యంతో సామాజిక అధికారిత శిబిర్ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ దివ్యాంగులు వారి తెలివితేటలతో, వారి సామర్థ్యాన్ని బట్టి పనులు చేసుకోని అన్ని రంగాలలో రాణించాలని, వారి దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలన్నారు. గత అక్టోబర్ నెలలో జిల్లాలోని గుండాల, భద్రాచలం, అశ్వరావుపేట, ఐ.డి.ఓ.సి. పాల్వంచ ప్రదేశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఎంపికైన 440 మంది దివ్యాంగులకు 1057 సహాయ ఉపకరణాలు(విలువ 1.11 కోట్లు) పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో బి.నాగ లక్ష్మి , డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐ.ఈ.డి శ్రీరామ్, టి.వి.పి.ఎస్. అధ్యక్షుడు సతీష్, డి.సి.పి.ఓ.హరి కుమారి, సఖి అడ్మిన్ శుభ శ్రీ, హబ్ కోఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి





రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరింటెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ...నిబద్ధతతో పనిచేస్తే ప్రత్యేక గుర్తింపు

## పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ

## అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ని సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అవార్డును దక్కించుకున్నారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోనైనా, న్యాయస్థానంలోనైనా కూనం నేనిదే గెలుపు

## సిపిఐ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ

## అధిక సంఖ్యలో పాల్గొన్న సిపిఐ కార్యకర్తలు




**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు పై వేసిన అనర్హత పిటిషన్ గత కొంతకాలంగా హైకోర్టులో సాగి వాదోపవాదాలు తుది తీర్పు సోమవారం హై కోర్ట్ అనర్హత పిటిషన్ డిస్మిస్ చేయడంతో సోమవారం ఈ ఉత్కంఠకు తెర పడటంతో ఒక్కసారిగా కొత్తగూడెం నియోజకవర్గ సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఊపిరి పీల్చుకొని, ఆనందోత్సవము లో మునిగిపోయారు. సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నుండి విజయహొత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయం నుండి భారీగా కార్యకర్తలు చేరుకొని బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జై కూనం, జై సిపిఐ, నినాదాలు చేస్తూ అమరవీరుల స్థూపం దగ్గరికి చేరుకొని, స్వీట్లు పంచి, బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ మీదుగా, బాబు క్యాంప్, జీవి మాల్, రజబ్ అలీ సిపిఐ కార్యాలయం మీదుగా, సూపర్ బజార్, గణేష్ టెంపుల్, ఓల్డ్ డిపో, పాల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, తిరిగి బస్టాండ్ వద్ద గల అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని బాణసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై వేసిన అనార్హత పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేయటాన్ని హర్షం వ్యక్తం చేశారు. ఇటు ప్రజా క్షేత్రంలోనైనా... న్యాయ స్థానంలోనైనా కూనంనేని దే గెలుపు, ఎవరు ఎన్ని కుయుక్తులు చేసిన చివరికి న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని దుష్టశక్తులు ఎన్ని ప్రయత్నాలు చేసిన రెడ్ టైగర్ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని ని ఏమి చేయలేరని, దొడ్డి దారిలో వెళ్ళే రాజకీయ గుండాల్లారా ఖబడ్దార్ కమ్యూనిస్టులను ముట్టుకోవాలని చూస్తే మసైపోతారు జాగ్రత్త అని హెచ్చరించారు. ప్రజలచే ఓటమి చవిచూసిన ఇలాంటి చౌకబార్ ధరాజకీయాలు చేయడం మానుకోవాలని తెలిపారు. ఇకనైనా ఇలాంటి రాజకీయాలు స్వస్తి పలకలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భుక్య శ్రీనివాస్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, బాబు క్యాంప్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, కౌన్సిలర్లు విజయ్, యూసుఫ్, సత్యానంద చారి, దుర్గ, మాచర్ల శ్రీను, ఐ ఏ ఎల్ నాయకులు భాగం మాధవరావు, ఉప్పు శెట్టి సునీల్, రత్నకుమారి, షమీం, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చేరాలని మండల విద్యాశాఖ అధికారి పిలుపు..

### -ప్రభుత్వ పాఠశాలలు తెరవక ముందే బట్టలు పుస్తకాలు..

### -మండలంలోని అన్ని పాఠశాలలకు పుస్తకాలు బట్టలు పంపిణీ.. విద్యాధికారి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్9)మండలంలోఅన్ని ఉన్నత పాఠశాలలకు ఉచిత దుస్తులును ఐకెపి ఎపియం పిడమర్తి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది.ఈ ఉచిత దుస్తులను సింగరేణి మండలంలోని స్వయం సహాయక సంఘాల ద్వారా కుట్టించి పాఠశాల పునః ప్రారంభంకు ముందుగానే ఆయా పాఠశాలలకు ఉచిత దుస్తులను పంపిణీ చేయడం జరిగినది.అదేవిధంగా సింగరేణి మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది.మిగిలిన ప్రాథమిక పాఠశాలలకు,ప్రాథమికోన్నత పాఠశాలకు, పాఠశాలు పున ప్రారంభం అయ్యేసరికి ఉచిత దుస్తులను అందజేస్తామని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు గారు తెలియజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అనగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏ వన్ అదేవిధంగా ఏ ఎక్స్ ఎల్ లాబ్ అనగా( ప్రభుత్వ పాఠశాలలో 50 మంది విద్యార్థుల సంఖ్య దాటిన ప్రతి పాఠశాలలో 5 కంప్యూటర్లు1కంప్యూటర్ టీచర్ ని ఇచ్చి కంప్యూటర్ ద్వారా విద్యార్థుల కంప్యూటర్ విద్యను అందిస్తామని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు తెలియజేసి ఉన్నారు.కావున ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటం కోసం



బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయులు కూడా ప్రతి ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేస్తున్నారు.కావున ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజన పథకము అందిస్తున్నారు. కావున విద్యార్థులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు తెలియజేశారు.

ఈ కార్య్ర కమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్,కేజీబీవీ పాఠశాల ఎస్ఓ జి ఝాన్సీ సౌజన్య స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్ రామకోటి శ్యామలాల్,ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్ సీఆర్పీలు, ఐకెపి సీసీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యూజె కృషి

### -మధిరలో ముమ్మరంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) సభ్యత్వం నమోదు

**మధిర జూన్ 9: సూర్య మేజర్ న్యూస్...**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టియుడ˘బ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రామనారాయణ కోరారు. నియోజకవర్గ కేంద్రంలో సోమ వారం టియుడబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని



ఆయన పరిశీ లించారు. అనంతరం కొంత మంది జర్నలిస్టులకు సభ్యత్వాన్ని అందజేశారు. ముందుగా ఇటీవల బైపాస్ సర్జరీ చేసుకున్న టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పాగి బాలస్వామి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడుగు తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటివరకు మధిరలో చేపట్టిన సభ్యత నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా రామ నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొం టున్న ప్రధాన సమస˘్యలపై అనేక సంవత్సరాలుగా టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి పలు సమస్యలను పరిష్కారం చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు సాధించిన ఘనత టియుడబ్ల్యూజె కే దక్కుతుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని తాము కోరగా, ప్రభుత్వం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్ట పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజే (ఐజేయు) పోరాటాలు చేసి విజయం సాధించిందన్నారు. కరోనా బారిన పడిన జర్నలిస్టులకు తమ యూనియన్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వం ద్వారా వచ్చిన రూ. 8,200 నగదును పాగి బాలస్వామి జిల్లా బాధ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్య లు సామినేని మురారి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, నాదెండ్ల శివానంద జిల్లా కోశాధికారిచెరుకుపల్లి శ్రీనివాసరావుశ్త పాల్గొన్నారు.

# ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ చేతుల మీదుగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగి ంది. సత్తుపల్లి లో ఉంటున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాఘవయి మరియు రాష్ట్ర నాయకులు దయానంద్ లు నేటి సమాజంలో ఇంగ్లీష్ ప్రాముఖ్యమైంది అని సత్తుపల్లి నియోజకవర్గ విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల క్లాసెస్ నిర్వహించడం జరిగింది. ఈ క్లాసెస్ కి హాజరైన విద్యార్థులకు పార్టిసిపె ంట్ సర్టిఫికెట్ లను మట్టా దంపతుల చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థు లకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి అవకాశాన్ని మా కల్పించిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాఘమయి మేడం,మట్టా దయానంద్ విజయకుమార్ సార్ కి, మాపై ఎక్కువ ప్రత్యేక శ్రద్ధతో ఇలాంటి ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించి నందుకు, మా తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము.. కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాఘవయి దయానంద మాట్లాడుతూ ఈ సమ్మర్లో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ కు హాజరైన ప్రతి ఒక్క విద్యార్థికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు సాధించి మీకును మీ తల్లిదండ్రులకు మంచి పేరు



తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము అని అన్నారు. ఫ్రీ కోచింగ్ డైరెక్టర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ఇంగ్లీష్ మేడం టీచర్ రజిత కి, రాణి సెలబ్రేషన్స్ తోట గణేష్ సుజల రాణి కి, కమల్ మిత్ర మోటార్స్ కమల్ పాషా ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు , యువ సేవాసమితి వ్యవస్థాపకులు, జై భీమ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి, విజినరీ డైరెక్టర్ జొన్నలగడ్డ రాజు, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్, బిజినరీ ఇన్స్టిట్యూట్ కో డైరెక్టర్ ఖమ్మం పాటి రామకృష్ణ, బిజినరీ డైరెక్టర్ జమలాపురం సాయి వెంకటప్రసాద్, జొన్నలగడ్డ రవి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్టా

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్,:**



స్థానిక 06 వ వార్డ్ లో సోమవారం నాడు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి భూమి పూజా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, పొంగులేటి కి, తుమ్మల కి తమ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపి పేద వాడి ఇంటి కళ నెరవేరుస్తున్న ఒకే ఒక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, తోట గణేష్,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణ రావు మరియు సత్తుపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారికి ఊపిరి పోసిన శ్రీరక్ష

### -ఉచితంగా వైద్యం సేవ మా సామాజిక బాధ్యత ,-శ్రీరక్ష ఎండీ డాక్టర్ జీవీ

**ఖమ్మం, జూన్ 9 (సూర్య ప్రతినిధి ):**

చావు బతుకుల మధ్య ఉన్న చిన్నారికి శ్రీరక్ష హాస్పిటల్ ప్రాణం పోసింది. సేవే లక్ష్యంగా ఉచితంగా వైద్యం అందించి మరో మారు మానవత్వం చూపింది. వివరాల్లోకి వెళితే... బోనకల్ మండల కేంద్రంలోని సిస్టర్ ఆల్ఫీ కి సంబంధించిన శాంతి నిలయం అనాథ, మానసిక, శారీరక వైకల్యాలతో బాధపడుతున్న చిన్నారులకు ఆశ్రయం కల్పిస్తున్న పవిత్ర సేవా సంస్థ. ఇటీవల శాంతి నిలయం కు చెందిన చిన్నారి మౌనిక, ప్రాణాంతక ఆరోగ్య సమస్యతో బాధపడుతూ, అత్యవసర శస్త్రచికిత్స అవసరమైనది.ఈ చిన్నారి ప్రాణాలను రక్షించేందుకు, శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది స్పందించి డాక్టర్ కాశి విశ్వనాథ్ బృందం అత్యాధునిక పద్ధతుల్లో ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించి, పాపను రక్షించటం జరిగింది. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా




జీవించాలి ఈ సందర్భంగా శ్రీరక్ష హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ ) మాట్లాడుతూ “శాంతి నిలయం పిల్లలకు గత అనేక సంవత్సరాలుగా తాము ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని, ఇది తమకు గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు.. ప్రతి చిన్నారి ఆరోగ్యంగా జీవించాలనేది తమ ఆశయం అన్నారు. ఈ సేవల ద్వారా చిన్నారికి నూ తన జీవితాన్ని ప్రసాదించగలగడం తమకు ఆనందకం˘మైన గౌరవమైన విషయం.” అని జీవీ పేర్కొన్నారు.శ్రీరక్ష హాస్పిటల్ తన సామా జిక బాధ్యతగా ఇలాంటి సేవలకు నిరం తరం కట్టుబడి ఉంటుందని పేరొ క్నారు.ఈ సందర్భంగా వైద్య బృందానికి శాంతి నిలయం సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## డాక్టర్ ఇందు ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు

**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**



వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని కందుకూరు గ్రామం లో సోమవారం ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరంలో చెక్కెరపరీక్షలు, రక్తపోటు పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులు అందజేసి, వారి ఆహారపు అలవాట్లు ఎలా ఉండాలో తెలియజేయడం జరిగింది మరియు ప్రజల ఆహారపు అలవాట్లు రుతు సంబంధం గా ఎలా మార్చుకోవాలో తెలియజేయడం జరిగింది అలాగే గత సంవత్సర%శీ% నీరు అధికంగా నిలిచి ఉండే ప్రాంతాల్లో ఇప్పటి నుంచే వ్యర్థ నీరు పారె విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని ప్రజలకు సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వైద్యులు ఇందుప్రియాంక మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## మంత్రి వివేక్ వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలిపిన బాబురావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**





తెలంగాణ రాష్ట్రం రొండో విడత క్యాబినెట్ విస్తరణలో బాగంగా నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వివేక్ వెంకటస్వామి నీ మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మోటపోతుల.బాబురావు, పముఖులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.హైద్రాబాద్ లో నీ రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో ఆయనను కలిసి పుష్ప గుచ్చం అందించి శాలువాలతో సత్కరి ంచారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశి క్రిష్ణ ను కలిసి అభినందించారు.బాబురావు తో పాటు పోస్టల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర నేత శ్రీనివాసరావు రామాల సతీష్ శివ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయ డెంటల్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం

### – కేక్ కట్ చేసి వేడుకను ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులోని ( డిబిఆర్ సర్కిల్) అనసూర్య కాంప్లెక్స్ లో గల జయ డెంటల్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఏర్పాటుచేసిన కేకును హాస్పటల్ నిర్వాహకులతో కలిసి కట్ చేశారు. తొలుత ఆయనకు హాస్పటల్ డాక్టర్ బి విజయ, ఆమె భర్త తారా సింగ్ పుష్పగుచ్ఛన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు వెంపటి సురేందర్, దండి రంగారావు, 28వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్, 29వ డివిజన్ కార్యదర్శి వెంపటి రాము , 30 డివిజన్ కార్యదర్శి బియ్యాల రాజు, ఏఐవైఎఫ్ 30 డివిజన్ కార్యదర్శి బంక అశోక్, డివిజన్ సభ్యులు కోట శ్రీనివాసరెడ్డి, పానమాకుల కృపాకర్, టేకుమట్ల ప్రభాకర్, మామిండ్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శి మృతి పట్ల టిఎన్జిఓ సంతాపం

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తున్న బాణోత్ సోనాలి సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించడంపై టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు , కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోనాలి భౌతికకాయానికి ఆమె స్వగ్రామం రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న సోనాలి చిన్న వయసులోనే మరణించడం ఖమ్మం జిల్లా ఉద్యోగ వర్గాన్ని తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ప్రభుత్వం 50 లక్షల ఎక్సగ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.పంచాయతీ కార్యదర్శులపై తీవ్ర ఒత్తిడి పని భారం ఉంటుందని వాటిని తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులకి నిర్దిష్ట సమయా పాలన అమలు లేకపోవడం, ఇతర శాఖల పనులని కేటాయించడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో స్థానిక ఒత్తిళ్లు, డి ఎస్ ఆర్ యాప్ లో తొమ్మిది లోపు హాజరు వేయాలని అధికారుల ఒత్తిడితో తీవ్ర మానసిక ఆందోళనలకు గురవుతున్నారని వెంటనే యాప్ పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ పారిశు ద్ధ్య పనులకు ఒక్కొక్క కార్యదర్శి తమ సొంత డబ్బులు పెట్టుకుంటున్నారని వెంటనే ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పారిశుధ్య నిధులు మంజూరు చేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని ఫేషియల్ యాప్ పద్ధతి ఖమ్మం జిల్లాలో ప్రవేశపెట్టి ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారని వెంటనే ఫేషియల్ యాప్ పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,కరణ్ సింగ్,హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షుడు రుక్మా రావు, పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ అధ్యక్షులు ఫాజిల్, ట్రెజరర్ వినోద్, రాష్ట్రనాయకులు వెంకటరమణ వందలాది మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# బాస్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**ఖమ్మం ఖమ్మం టౌన్ సూర్య న్యూస్.**



గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న బాస్ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సంబంధిత ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు వినతి పత్రంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. 1989 – 1990 సంవత్సరంలో, గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ కులాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో బాస్ (బెస్ట్ అవైలబుల్ స్కీము)ని ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి స్కీమును తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కూడా కొనసాగించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రవేట్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తించి, అలా గుర్తించబడిన పాఠశాలలు తెలంగాణలో 210 ఉన్నవి. ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 28,000 పైన ఉన్నారు. ప్రతి సంవత్సరం జిల్లా కలెక్టర్ (బాస్ స్కూల్ చైర్మన్) జూన్ మాసంలో ఎస్సీ మరియు ఎస్టీ కులాల (మాదిగ, మాల, బుడిగేజంగాలు డక్కలి, లంబాడా, చెంచు, ఎరుకల గోండు) విద్యార్థులను పత్రికా ప్రకటన చేసి, డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి పాఠశాలలకు పంపించడం జరుగుతుంది. ఇలా ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు అట్టి ప్రైవేట్ స్కూలు యాజమాన్యాలు, ప్రతి ఒక్క విద్యార్థికి భోజనము, రెండు జతల బట్టలు, బూట్లు, పాఠ్యపుస్తకాలు మరియు రాత పుస్తకాలు, దానితో పాటు నాణ్యమైన విద్యను అందించి ప్రతి విద్యార్థిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, ప్రభుత్వమునకు నూటికి నూరు శాతం ఫలితాలను చూపిస్తూ , ప్రభుత్వానికి చేదోడు వాదుడుగా మా వంతు సహకారాన్ని అందిస్తున్నాము. హాస్టల్ లో చదువుకుంటున్న విద్యార్థికి 42 వేల రూపాయలు,డే స్కాలర్ ప్రతి ఒక్క విద్యార్థికి 28,000 రూపాయలు ఇవ్వటం జరుగుతుంది. గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్ ను టోకెన్ మాత్రమే ఇచ్చి నిధులను విడుదల చెయ్యలేదు. కాగా పాఠశాలల పరిస్థితి ఆర్థిక లోటు ఏర్పడి, అప్పుల పాలయ్యి, ఈ సంవత్సరం ఈ స్కీమును నడిపించే పరిస్థితులలో లేమని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు రావాల్సిన గత మూడు సంవత్సరాల బకాయిలను వెంటనే ఇప్పించి ఈ సంవత్సరం ఈ స్కీమును కంటిన్యూ చేసి షెడ్యూల్ కులాల పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరుతూ వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# రూ. 23 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన పొన్నం ప్రసాద్ కు రూ. 23 వేల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కు మంజూరయ్యింది. బాధితుడు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. దీనిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుడి ఇంటి వద్దకు వెళ్లి సోమవారం భార్య కుమారికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు , వెంపటి సురేందర్ ,సిపిఐ 28వ డివిజన్ కార్యదర్శి లగిశెట్టి రమేష్ , 29వ డివిజన్ కార్యదర్శి వెంపటి రాము, 30 డివిజన్ కార్యదర్శి బియ్యాల రాజు , ఏఐవైఎఫ్ 29వ డివిజన్ కార్యదర్శి మిర్యాల నరుణ్ తేజ్, 30 వ డివిజన్ అధ్యక్షుడు ధైదా జేమ్స్, కార్యదర్శి బంక అశోక్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి, డివిజన్ సభ్యులు కోటా శ్రీనివాసరెడ్డి, బుద్ధి రాధాకృష్ణ ,మామిండ్ల అశోక్ రెడ్డి ,పానమాకుల కృపాకర్ ,అవినాష్, యువజన సంఘం సభ్యులు చింతల ఉదయ్ ,మేదరమట్ల రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన......

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు,-ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**









**ఖమ్మం, సూర్య బ్యూరో్ జూన్, 09:**

పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు. 81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల



రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి.....

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 1077 టోల్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు,-మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షాలను నిరంతర పర్యవేక్షణ**

**-విపత్తుల నిర్వహణపై ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టీ మేటీరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు. విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు. లికొత్తగూడెం 6వ బేటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్ననికి సాగునీటినీ తక్షణమే అందించాలని డిమాండ్..

## –తహశీల్దార్ కార్యాలయంలో మెమోరండం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు...

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).–**

సీతారామ ప్రాజెక్ట్ సాగునీటిని జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి తక్షణమే అందించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్ఎస్ నాయకులు తహశీల్దార్ కార్యాలయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం అమ్మగారి పల్లె వద్ద సీతారామ సాగర్ ఎత్తిపోతల పథకాలను బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పి 90 శాతం పనులను పూర్తి చేశారని, అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం అంగు అర్భాటాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టును ప్రారంభించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్యశ్యామలం కోసం నిర్మించిన ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగం నష్టపోతున్నారని, సాగునీరుని భద్రాద్రి జిల్లా కి అందించకుండా ఖమ్మం జిల్లా కు అందించటం దుర్మార్గమని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందించాలని ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



ఏర్పడి 18 నెలలు గడుస్తుంది అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీల్లోని 13 అంశాలను అమలు చేస్తానని చెప్పి గ్యారెంటీ కార్డులు ఇంటింటికి పంపిణీ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకపోతే జిల్లాలోని ముగ్గురు మంత్రుల పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరిస్తూ మెమోరండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పెద్దగౌండ్ల పుల్లారావు, చల్లా రాంబాబు, వడ్డే సత్యం వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, తేజావత్ వస్త్రం, యాసారపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం

## –ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని ప్రచారం

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**



మండలంలోని పలు గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు గ్రామాల్లో ప్రైవేటు పాఠశాలల్లో చదివించే పిల్లల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని ప్రచారం చేసారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు దండు మిట్ట తండా, సాయిరాం తండా,డబల్ బెడ్ రూమ్, కిమాతండా, వెంగన్నపాలెం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి సోమవారం 15 అడ్మిషన్లు చేయించారు. బేతాళపాడు గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల" కమిటీ,ఎంపియుపిఎస్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాట ర్యాలీని నిర్వహించారు. ప్రభుత్వ బడులలో కల్పించే వసతులను తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యంత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు మంచి విద్యాబోధన ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు, విశాలమైన తరగతి గదులు, రెండు జతల దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, క్రీడాస్థలం స్థలం ఉంటుందని వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరి



స్తున్నారు. విద్యార్థులకు తెలుగు,ఆంగ్ల భాషలలో పాఠ్యాంశాలు బోధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మానసిక ఒత్తిడి కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఖర్చు లేకుండా విద్యను అందిస్తున్నామని, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి, ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయ్యాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయించిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంత కుమారి, ఎన్ ఉమా, ఉమామహేశ్వరి, లలిత, అరుణకుమారి, రమేష్, స్వరూప రాణి, సునీత, రాంబాబు, శేఖర్ బాబు, చందు, రుక్మిణి, కవిత, మధు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకునేందుకే భూభారతి

## – రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**

గత ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసిందని అప్పుడు రూపొందించిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎంతో విలపించారని, రైతులను ఆదుకునేందుకే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను రూపొందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహణలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు సదస్సు నిర్వహించారు. గ్రామ రైతులు తమ భూ సమస్యలను రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు, రైతు సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిరక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించింది అన్నారు.



రైతుల భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కలగట్ల నాగిరెడ్డి, అడ్వకేట్ పిట్టల రాము, లింగం శ్రీను, మార్గం అంకయ్య, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

## –రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరించిన అడిషనల్ కలెక్టర్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**



మండలంలోని కాకర్ల గ్రామంలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సును స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సును రెవిన్యూ శాఖ అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. రైతులు తమ భూములలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు వివరించి దరఖాస్తు లను అందించారు. భూ సమస్యలతో వచ్చిన రైతుల వివరాలను అధికారులు నమోదు చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు.కాకర్ల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుంచి 348 దరఖాస్తులు స్వీకరించారు.మండలంలోని బేతాళపాడు గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ టి శ్రీనివాస్ పాల్గొన్నారు.రైతుల వద్ద నుంచి 458 దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సుజాతనగర్ డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, జూలూరుపాడు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిహెచ్ ఆదినారాయణ,కాకర్ల పంచాయతీ కార్యదర్శి నాని బాబు, బేతాలపాడు పంచాయతీ కార్యదర్శి ఇస్మాయిల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనియా ఆరోగ్యం కుదుటపడాలని ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–**

ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ ఆరోగ్యం కుదుటపడాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో స్థానిక శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారిద్ర రేఖ కు దిగువన జీవిస్తున్న ప్రజల జీవితాలలో వెలుగు నింపాలన్న సదుద్దేశంతో అనేక పథకాలకు రూపకల్పన చేసిన ఏఐసిసి నాయకురాలు సోనియాగాంధీ తిరిగి కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, హరిహర క్షేత్రం పాలకవర్గ చైర్మన్ గండే సదాన oదం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి సైదులు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు దానియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, పార్టీ సీనియర్ నాయకులు అక్కిరాజు గణేష్, మడుగు సాంబమూర్తి, ఏడవ వార్డు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఇబ్రహీం పాల్గొన్నారు.

# అడ్డగోలుగా గ్రామాల్లో మిర్చి విత్తనాల అమ్మకాలు?

## –బిల్లులు లేకుండా తిరిగి అమ్ముతున్న ఏజెంట్లు

## –అధికారులు హెచ్చరిస్తున్న పెడచెవిన పెడుతున్న కేటుగాళ్లు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలో అడ్డగోలుగా బిల్లులు లేకుండా మిర్చి విత్తనాలు అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి? లైసెన్సులు లేకుండా పలు కంపెనీల డీలర్లమంటూ కొందరు కేటుగాళ్లు జోరుగా ఈ దందాను సాగిస్తున్నారు.మండలంలోని అనంతారం గ్రామంలో రైతుల వద్ద బిల్లులు లేకుండా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం? బిల్లులు లేకుండా విత్తనాలను కొనుగోలు చేయవద్దని అధికారులు సూచిస్తున్నా కొందరు రైతులు డీలర్ల మాయమాటలు నమ్మి కొనుగోలు చేస్తున్నారు.

సూర్య
www.suryaa.com



# చేరుపాలెం గట్ల తగాదాల విషయమై దాడి ....

**-మండలంలో ముగ్గురికి వ్యక్తులకు తీవ్రగాయాలు**

**-ధరణి పోయింది..బంగాళాఖాతంలో కలిసింది.. భూభారతి.. భూ భాగోతం ఎలా ఉంటుంది!!అని రైతుల యొక్క మార్క్!?? ఇప్పటికే రైతులను ఆందోళన!! ఏజెన్సీలో వారసత్వాలు జరుగుతాయా??**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూన్9) ఉమ్మడి రాష్ట్రంలో,రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో గత చరిత్రలో గట్ల పంచాయతీల వల్ల ఒకరి భూమిని ఒక రాక్రమించుకోవటం ఎస్సీ ఎస్టీ అధర్ భూములను ఇతరులు ఆక్రమించుకోవడం ఇవి జరుగుతున్న తరుణంలో ధరణి పోర్టల్ పోయింది.. భూ భారతి ముదిరి పాకాన పడుతున్న భూ భాగోతం. ధరణినీని బంగాళాఖాతంలో కలిసింది.భూ భారతి వచ్చేసింది ధరణి బంగాళాఖాతంలో తొక్కేశారు.అప్పుడు వారసత్వ భూములు పట్టాలని, పట్టా భూమి చేశారు. ఇప్పుడు వాట్సప్ లో భూములు పట్టాలు కావట్లేదు.. భూభాతిలో చాలా సమస్యలు ఉన్నాయి.. వాటిని పరిష్కరించాల్సింది రెండు డిపార్ట్మెంట్. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వెళుతుందని ప్రజల అటున్నారు.ఎక్కడ చూసినా భూ భాగవతం గురించి,పల్లె గ్రామాలో గ్రామసభలు జరిగిన పంచాయతీలు గొడవలు నా భూమిని తీసుకున్నవు.. మీ భూమి ఎక్కడ ఉంది.. చూసుకోండి.ఇప్పటికైనా వార సత్వాలు కొనుగోలుదారులు అమ్మ కంధారు జాగ్రత్తగా ఆలోచించుకొని భూములు కొనుక్కోవాలి .సరిహద్దులు నిర్వహించుకోవాలి.ఆ నిర్ణయం ప్రకారమే భూ భారతిని భూ బాగోతం చేయకూడదని ప్రభుత్వాన్ని రైతులు హెచ్చరిస్తున్నారు.మండలంలోని మంగళితండాలో పక్క పక్కన పంట చేలు గల ఇద్దరు మధ్య గెట్టు తగాదా విషయమై దాడి చేసిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం ,తేజావత్ మోహన్‌లాల్ కుటుంబాల మధ్య కొంతకాలంగా చేల మధ్య గెట్టు విషయమై తగాదాలు నడుస్తున్నాయి. ఈ విషయమై సోమవారం మంగళితండాలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో అప్పటికే దాడికి పథకం వేసుకున్న ఎర్రనాగుల హుస్సెన్, అతని కుమారులు నాగరాజు, వీరన్న లు కత్తులు,గొడ్డళ్లకు పంచాయతీకివచ్చి అక్కడ ఉన్న మోహన్‌లాల్, అతని భార్య భారతి, కుమారుడు నాగేందర్‌లపై దాడి పాల్పడారు. ఈ దాడిలో ఆ ముగ్గురు తీవ్రంగా గాయపడగా వారిని గ్రామస్తులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. బాధితుడు మోహన్ లాల్ పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బీ.గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గోళ్ళపాడు గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మండలం లో గోళ్ళపాడు రైతు వేదిక, ఖమ్మం జిల్లా నందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల అనే కార్యక్రమన్ని కృషి విజ్ఞాన కేంద్రం, వైరా వారు మరియు వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా వారి సహకారం తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కె. రవి కుమార్ మాట్లాడుతూ తక్కువ యూరియా వాడండి – సాగు ఖర్చును తగ్గించండి మరియు అవసరం మేరకు రసాయనాల ను వినియోగించండి – నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అనే అంశాలపై అవగాహన కల్పించారు మరియు సాగు నీటిని ఆదా చేయండి – బావితరాలకు అందించండి మరియు చెట్లను పెంచండి – పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై వివరించారు. శ్రీమతి పి ఎస్ ఎమ్ ఫణిశ్రీ వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పంట మార్పిడిని పాటించండి – సుస్థిర ఆదాయాన్ని పొందండి మరియు రసిదులను భద్రపరచండి– కష్టకాలం లో నష్ట పరిహారాన్ని పొందండి అనే అంశాల పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా, కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీమతి బి.సరిత గారు తగిన మోతాదు లో రసాయన ఎరువులు వాడాలి, విత్తన ఎంపిక, పంట వ్యర్థలను కాల్చ కూడదు వంటి అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రైతు సంఘం నాయకులు శ్రీ నల్లమల వెంకటేశ్వర్రావు గారు మాట్లాడుతూ పంట వైవిధ్యకరణ చేపట్టాలని మరియు మార్కెట్ కి అనుకూలమైన మంచి ధర వచ్చే పంటల గురుంచి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి అపర్ణ



గారు మాట్లాడుతూ రైతులకు పామ్ ఆయిల్ సాగు పై, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకం, సబ్సిడీ గురించి వివరించారు. రైతులు కూరగాయల పంటల సాగు వైపు మొగ్గ చూపాలని ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహకల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం రూరల్ మండల వ్యవసాయ అధికారి శ్రీ ఉమ నాగేష్ గారు రైతులు సుస్థిర వ్యవసాయం వైపు మొగ్గ చూపాలని తెలిపారు మరియు వెటర్నరీ డాక్టర్ జగ్గులాల్ మాట్లాడుతూ రైతులకు అందుబాటు లో ఉన్న పశు సంవర్ధక స్కీమ్స్ మీద అవగాహన కల్పించారు. రైతు శిక్షణ కేంద్రం నుండి విచ్చేసిన శ్రీ.భాస్కర్ మరియు శరత్ భాస్కర్ గారు కార్యక్రమంలో మాట్లాడుతూ, రైతులు విత్తనాలు ఎంపిక లో జాగ్రత్త తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కావ్య, ఆదర్శ్, వంశీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని వారి సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నారు.ఖమ్మం రూరల్ మండలం వ్యవసాయ అధికారి ఉమ నాగేష్ పాల్గొన్నారు.

# టౌన్ పెండింగ్ కమిటీ సమావేశం

**. ఏదులపురం పురపాలక సంఘం.**



**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్:** సోమవారం ఏదులపురం పురపాలక సంఘ నందు సాయంత్రం 3 గంటలకు కొత్తగా ఏర్పాటు అయిన తాత్కాలిక టౌన్ పెండింగ్ కమిటీ సమావేశము మున్సిపల్ కమిషనర్, ఎదులాపురం పురపాలక సంఘం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. 100 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా వీధి వ్యాపారుల అభివృద్ధి కొరకు టౌన్ పెండింగ్ కమిటీ ఏర్పాటు, కమిటీలో పెండింగ్ జోన్స్ ను గుర్తించడము ,అంగీకరించడము గురించి చర్చించడం జరిగింది. ముందుగా మున్సిపల్ కమిషనర్ గా మాట్లాడుతూ విధి వ్యాపారులకు ఒక చట్టం 2014లో రూపొందించబడింది. దీని ప్రకారం మున్సిపల్ కమిషనర్ మీయొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వీధి వ్యాపారాలు గుర్తింపు సర్వే -ఐడి కార్డు సర్టిఫికెట్స్,రుణాల మంజు -హెల్త్ క్యాంపులు పెండింగ్ ఏరియాలను గుర్తించడం,మార్కెట్ సౌలభ్యాలు కలిగించడం మొదలైన అంశాలను తెలియజేశారు. టౌన్ మిషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ టౌన్ పెండింగ్ కమిటీ గురించి చెప్పారు. కమిటీలో మున్సిపల్ కమిషనర్ అధ్యక్షులుగా ఉంటారు. టౌన్ మిషన్ కోఆర్డినేటర్ కన్వీనర్, మిగిలిన వారంతా అనగా ట్రాఫిక్ ఎస్ఐ, బ్యాంక్ మేనేజర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, సి.బి.ఓ మెంబర్స్ మరియు విధి వ్యాపారులు ఉంటారని తెలియజేశారు.అంతేగాక జోన్స్ గురించి చెప్పుతూ 12 నుండి 30 అడుగులు రోడ్స్ లో రవాణా ఉన్నట్లయితే అది తప్పనిసరిగా రెడ్ జోన్స చేయాలి.30 నుండి 60 వరకు నంబరు జోన్స్ గా అంబరు జోన్సగా (సమయాను కూలమైన వ్యాపారం) 60 నుండి 100 ఆపైన ఉన్న రోడ్స్ అంతగా గ్రీన్ జోన్స్ చేయవచ్చు అనే రూల్స్ చెప్పడం జరిగింది.ఈ రూల్స్ ప్రకారంగా కొన్ని గుర్తించిన జోన్స్ ను చదివి వినిపించారు. ఎస్ఐ మాట్లాడుతూ వీధి వ్యాపారాలు అనే వారు కొన్ని సమయాలను మించి వ్యాపారాలు చేయకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా వ్యాపారాలు కొనసాగించాలని విన్నపించారు. డి.ఎం.సి, మోప్మా, టౌన్ పెండింగ్ కమిటీ లో అందరి బాధ్యతలు గురించి వివరించారు. దీనిలో మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్. సుజాత టౌన్ మిషన్ కోఆర్డినేటర్ బి. వెంకటేశ్వర్లు మరియు వీధి వ్యాపారులు పాల్గొనటం జరిగింది.

# టిప్పర్ కిందకు దూసుకెళ్లిన వీఆర్ఎ

**-తీవ్ర గాయాలు...ఖమ్మం తరలింపు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విధి నిర్వహణ కోసం వెళుతుండగా... వీఆర్ఎ ప్రమాదవశాత్తు ఓ టిప్పర్ కిందకు దూసుకెళ్లాడు... తీవ్ర గాయాలు కావటంతో ఖమ్మం తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి గ్రామానికి చెందిన గ్రామ రెవిన్యూ సహాయకులు (వీఆర్ఎ) పర్వత రాముడు తహశీల్దార్ కార్యాలయం కు విధి నిర్వహణ లో భాగంగా టీవీఎస్ (ఎక్స్ ఎల్) పై వెళ్తున్నారు.స్థానిక పవర్ ప్లాంట్ సమీపంలో మూలమలుపు వద్ద ఓ టిప్పర్ రివర్స్ తీసుకుంటున్నారు.ఈ క్రమంలో టిప్పర్ కింద కు దూసుకెళ్లింది.తృటిలో పెనుప్రమాదం తప్పింది. అటు గా వెళ్తున్న బాటసారులు గమనించి కేకలు వేయటంతో టిప్పర్ డ్రైవర్ అప్రమతం కావటంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.తీవ్ర గాయాలైన రాముడు ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.



# ప్రజావాణి నిర్వహించిన ఇన్చార్జి కమిషనర్



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

సోమవారం ప్రజావాణి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్చార్జి నగరపాలక కమిషనర్ డాక్టర్ శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కారవంయ్యేలా చర్యలు చేపట్టాలని వచ్చిన దరఖాస్తులను ఈ వారంలోనే పరిష్కారం అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ప్రకాష్ నగర్ నుంచి కృష్ణమూర్తి అనే అర్జీదారుడు తమ యొక్క ఇంటి పన్ను లో పేరు తప్పుగా ఉంది అది సరి చేయమని అర్జీ ఇవ్వగా అది సంబంధిత ఆర్ ఐ కి అందజేసి పరిశీలించి పరిష్కరించాలని అన్నారు రాపర్తి నగర్ – 2 లో నివాసం ఉంటున్న సత్యనారాయణ ఇంటి కి నీళ్ల కనెక్షన్ కి ప్రతి సంవత్సరం నీటి పన్ను కడుతున్న కూడా పెండింగ్ చూపిస్తున్నది ఒకసారి పరిశీలించి పన్ను అలా రాకుండా సరిచేయాలని చెప్పి అర్జీ ఇవ్వగా ఆ సమస్యను ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులు పరిశీలించి పరిష్కరించాలని అన్నారుశ్రీనివాసచారి బురాన్ పురం అద్దె ఇంట్లో ఒక గదిలో ఉంటున్న మాకు ఇద్దరు ఆడపిల్లలు మా కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా ఉంది గత ప్రజాపాలన కార్యక్రమంలో మాకు ఇందిరమ్మ ఇల్లు కావాలని అర్జీ పెట్టుకున్నాము మొన్న మేము ఇంట్లో లేని రోజు ఇందిరమ్మ ఇళ్ల సర్వేకి వచ్చారు అందువల్ల వెరిఫికేషన్ కాలేదు మరల మా ఇంటికి వెరిఫికేషన్ కి పంపించగలరని అర్జీ ఇవ్వగా రెవిన్యూ అధికారిని పరిశీలించారని అర్జీని ఇచ్చారునా యొక్క ఆధార్ కార్డు గుర్తింపు కార్డు అన్నిటిలో పేరు ఓట్ల సీతమ్మ ఉండగా ఇంటి పన్నులొ కట్ల సీతమ్మగా తప్పు నమోదు అయింది అర్జీని సంబంధిత అధికారికి అందజేసి వెరిఫికేషన్ చేయాలని అన్నారు ప్రజావాణి కార్యక్రమంలో డిపార్ట్మెంట్ హెచ్వోడీస్ అందరూ పాల్గొనడం జరిగింది.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి

## – ముగిసిన రాజకీయ శిక్షణ తరగతులు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలను ఖండించాలని సీపీఎం మండల కమిటీ పిలుపునిచ్చారు.

సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రెండోవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతంగా ముగిశాయి. స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో రెండవ రోజు మతం– మతోన్మాదం, క్లాస్ ను డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు గాలి వెంకటాద్రి బోధించారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, ఏజెండాలను ముందుకు తీసుకొస్తూ, ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని, మతాల పేరుతో ఏర్పాటు వాదాన్ని సృష్టిస్తున్నారని, దేవుడు పేరుతో బిజెపి తన ప్రచారాన్ని ముందుకు తీసుకుపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ప సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సిపిఎం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పెరగాలని, గ్రామ శాఖలో బలోపేతం చేసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ కమిటీల ద్వారా పార్టీని బలోపేతం చేసేదానిలో భాగస్వాములు కావాలని అన్నారు. కర్తవ్యాలు పార్టీ ముందున్న బాధ్యతలను సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్రావు బోధించారు. జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. రైతు సమస్యలను తీర్చి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం. తిరుపతిరావు, సిపిఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి. నాగమణి, సిపిఎం పెనుబల్లి మండల కమిటీ సభ్యులు చిమట. విశ్వనాథం, నల్లమల అరుణ ప్రతాప్, చలమాల నరసింహారావు,తడిక మల్ల.చిరంజీవి, కంటే సత్యం, చిలక రామచంద్ర, గుడిమెట్ల బాబు, రాజినేని. మంగమ్మ, బి.ప్రసాద్, తాండ్ర.రాజేశ్వరరావు, చిట్టి మొదల కృష్ణ, కుంజ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడి లో చేర్పించాలి

## –షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

బడి వయసు గల పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకొని ,ప్రభుత్వపాఠ శాలలను బలోపేతం చేయాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ, 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్ పేర్కొన్నారు . సోమవారం వేణుగోపాలనగర్ 55వ డివిజన్ లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్య, నాణ్యమైన మధ్యాహ్న భోజనం ,పాఠ్య పుస్తకాలు ,క్రీడలు ,క్రమశిక్షణ ,సహపాఠ్యఅంశాలు ,తదితర సదుపాయాలు ఉంటాయని తెలిపారు .అదేవిధంగా రెండు జతల యూనిఫాం ,ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ,రాగి జావా మొదలైన సౌకర్యాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికా సంరక్షణ కమిటీ చైర్పర్సన్ జి భారతి రాణి, ఏ ఏ పీ సి చైర్పర్సన్ జి గోపి కుమారి, ఎన్ ఎస్ సి హైస్కూల్ ఉపాధ్యాయులు




పి. ఆర్ .టి.యు.జిల్లాఅధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు వైవి,పూనాటి వెంకటేశ్వర్లు, వేణుగోపాలనగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిఏ ్హడి శ్రీనివాసరావు ,జి జ్యోతి ,అంగన్వాడీ సిబ్బంది సత్యవతి ,వెంకటలక్ష్మి ,వేణుగోపాలనగర్ యూత్ కుమార్,ప్రసాద్ ,రమేష్ , పుల్లారావు ,నవీన్ విద్యార్థుల తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

---

# డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కి బర్త్ డే శుభాకాంక్షలు చెప్పిన ప్రజాసంఘాల నేతలు:

## – గౌరవరపు డేవిడ్ రాజు, పొడకంటి రాంబాబు



**వైరాసూర్యామేజర్ న్యూస్ః–**

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం సామాజిక ఉద్యమ నాయకులు అదేవిధంగా ఎస్సీ బీసీ సంఘాల నాయకులు పూలే అంబేద్కర్ భవన్లో శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదటగా శ్రీనివాసుని ఎస్సీ ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పొడకంటి రాంబాబులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శ్రీనివాస్ కేక్ కట్ చేసి పరస్పరం నేతలతో పంచుకున్నారు ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడుగా ఎస్సీ ఏబిసిడి ఉద్యమాలు సుదీర్ఘకాలం పనిచేసిన నేతగా ఉద్యమాలు నిర్వహించరని మూడున్నర దశాబ్దాల పాటు అనేక మెడికల్ క్యాంపులు పెట్టి పేద వాళ్లకు ఉచిత వైద్యం మందులు అందచేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు పుట్టిన ప్రతి ఒక్కరు సమాజానికి మంచి చేసి కీర్తన గడించాలని అన్నారు అలాంటి కీర్తిని గడించిన వారిలో ముందున్నాడని అభినందించారు రాంబాబు మాట్లాడుతూ మంచికి మానవత్వానికి చిరునామాగా శ్రీనివాస్ ని లిచారని అన్నారు ఆయన అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు శ్రీనివాస్ మాట్లాడుతూ నా జీవితంలో బడుగు బలహీన వర్గాలకు అంకితం అయిందని అనునిత్యం దళిత బహుజనుల సంక్షేమం కోసం పనిచేస్తానని అన్నారు రాబోవు కాలంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి దళితవాడలు గ్రామపంచాయతీలుగా ప్రభుత్వం ప్రకటించే వరకు ఉద్యమిస్తానని అన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జిల్లా అధ్యక్షులు ఆలేటి చిన్న గంగయ్య దక్కలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అంతోని సురేష్ తెలంగాణ ఎంఆర్పిఎస్ దండోరా జిల్లా ప్రధాన కార్యదర్శి కనకపుడి వీరస్వామి కొండపల్లి మధు ఉప్పల శారద పడిశాల వెంకన్న మునగాల లాలు బాబు జంగం నగేష్ సద్గురుతి కోటేశ్వరరావు చెరుకుపల్లి చిన్న భద్రయ్య రేణుక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొరిపల్లి శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన:-

## రెవెన్యూ మంత్రిపొంగులేటిశ్రీనివాసరెడ్డి





**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లికి మంత్రి బుక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు మీ ఆశీస్సులు నాకు ఎప్పుడూ ఉండాలని మంత్రి శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరి దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సి ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు దక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# సెక్రటరీ సోనాలి మృతి విచారకరం

## – ఎమ్మెల్యే మట్ట దంపతులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ బానోతు సోనాలి సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన తెలుసుకుని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ గారికి నివాళులు

## అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ గారి చిన్న ఖర్మ కార్యక్రమం సందర్భంగా వారి నివాసానికి వెళ్ళి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ..గోపినాథ్ గారి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారితో ఉన్న అనుభందాన్ని గుర్తు చేసుకున్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# ప్రజలు ఆందోళన చెందొద్దు



అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఈ నెల 30 వ తేదీ వరకు ఒకే సారి పంపిణీ చేయడం జరు గుతుందని, లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులు ఒకేసారి పొందవచ్చని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిజం గెలిచింది... కోర్టులో నిరూపణ అయింది

### సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం

### అనర్హత పిటిషన్ కొట్టివేయడంతో పాల్వంచలో సీపీఐ సంబరాలు



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) –** నిజం గెలిచింది.. ఆ విషయం కోర్టు తీర్పుతో నిరూపణ అయిందని, ప్రజా తీర్పును అపహాస్యం చేద్దామని కొందరు స్వార్థపరులు ప్రయత్నించి కోర్టు తీర్పుతో భంగపడ్డారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు. కొత్తగూడెం కి చెందిన మందులాల్ అగర్వాల్ ఎమ్మెల్యే కూనంనేని పై వేసిన అనర్హత పిటిషన్ గౌరవ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేయడంతో పాల్వంచలో సిపిఐ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పాల్వంచ పట్టణంలోని ప్రధాన కూడలిలో టపాసులు కాలుస్తూ ప్రదర్శన నిర్వహించారు. పూనంనేనికి అనుకూలంగా తీర్పురావటంతో తమ ఆనందాన్ని ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ ఎన్నికల అనర్హత పిటిషన్ కొట్టివేస్తూ గౌరవ హైకోర్టు ప్రత్యర్థికి మొట్టికాయలు వేసిందన్నారు. దీనితో ధర్మం ఆలస్యమైన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్ గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, మన్నెం వెంకన్న, రహమాన్, గౌస్, వైఎస్ గిరి, వేములపల్లి రాజశేఖర్, కోరే కృష్ణ, రామారావు, సర్వయ్య పాల్గొన్నారు.

# సీతారామ జలాలను భద్రాద్రి జిల్లాకు అందించాలి





మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** సీతారామ ప్రాజెక్టు జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగానికి అందించాలని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను భద్రాద్రి జిల్లా రైతాంగానికి అందించాలని కోరారు. ముగ్గురు మంత్రులు ఉండి స్థానిక రైతాంగానికి సాగునీరు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. జిల్లా రైతులకు సాగునీరు ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు తరలించాలని హితవు పలికారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కాక వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఏడాదిన్నర కాలం పూర్తయిందని, 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేదాకా పార్టీ పక్షాన ప్రజల పక్షాన నిరంతరం పోరాడతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ప్రసాద్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, జయరాం, మాజీ సర్పంచ్ సాగర్, మైనారిటీ సెల్ ఖాజా భక్ష్, ఎస్సీ సెల్ రావెళ్ళ మధు, ఎస్టీ సెల్ నాయకులు పూర్ణచందర్, సూరిబాబు,అన్వార్ రాచపల్లి శ్రీనివాస్, రేణిగుంట్ల రాంబాబు , సుందర్ పాసి, నిజాం, కిమ్, తలుగు అశోక్, ఎండీ రషీద్, ప్రశాంత్, చంద్రశేఖర్, మహిళా నాయకులు ఎండీ రెహానా సుల్తానా, శైలజ, సంధ్య, జ్యోతి, మాధవి, ఎండీ ఖతీజ, నందిని, కళావతి, వెన్నెల, కాత్యాయని, శైలజ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన ఎన్నికల పిటిషన్ డిస్మిస్

### హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంపిణీ చేసిన గూడెం న్యాయవాదులు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పై ఎన్నికల్లో దాఖలు చేసిన అఫిడవిట్లో తప్పులు ఉన్నాయని కొత్తగూడెం నియోజకవర్గం లోని ఒక వ్యాపారస్తుడితో కొందరు కుట్ర దారులు కూనంనేని గెలుపును జీర్ణించు కోలేనివారు వేసిన ఎన్నికల పిటిషన్ తెలంగాణ హైకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. ఎన్నికల పిటిషన్ డిస్మిస్ చేసిన వార్త తెలియగానే కొత్తగూడెం కోర్టులోని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) న్యాయవాదులు వర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంపిణీ చేశారు. సోమవారం కొత్తగూడెం కోర్టు ఆవరణలో జరిగిన స్వీట్ల పంపిణీ అనంతరం ఐఏఎల్ నాయకులు బార్ అసోసియేషన్ కార్యదర్శి భాగం మాధవరావు, కోటంరాజు, మునిగడప వెంకటేశ్వర్లు,ఉప్పు శెట్టి సునీల్ లు మాట్లాడుతూ నిజం నిప్పులాంటిదని, నిజం ఎప్పటికీ విజయం సాధిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత పవిత్రమైందని ప్రజాక్షేత్రంలో ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచిన కూనంనేని పై ఎన్నికల పిటిషన్ వేయడం ద్వారా వారు ప్రజాస్వామ్యాన్ని అవమానపరిచినట్టేనని అన్నారు. హైకోర్టులో ఈ కేసును వాదించిన హైకోర్టు సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్, ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బొమ్మగాని ప్రభాకర్ మరియు ఈ కేసులో సహాయ సహకారాలు అందించిన ఐ ఏ ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యలమోలు ఉదయ భాస్కర్ రావు, రమేష్ కుమార్ మక్కాడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



వినతి పత్రం అందజేసిన నాయకులు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు ల పిలుపుమేరకు పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, జిల్లా మహిళా నాయకురాలు కాలేరు సింధు తపస్వి ల ఆధ్వర్యంలో సోమవారం పాల్వంచ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టును సుమారు రూ 18 వేల కోట్లతో నిర్మించి 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ జిల్లాలోని రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఖమ్మం జిల్లాలోని ముగ్గురికి మంత్రి పదవులు రావడంతో ఈ ముగ్గురు మంత్రులు భద్రాద్రి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి తరలించుకుపోతున్నారని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు సాగునీరును భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి అందించిన తర్వాతనే మిగిలిన జిల్లాలకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ, మండల నాయకులు జూపల్లి దుర్గాప్రసాద్, సంగ్లోత్ రంజిత్, మారూముళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, కొట్టే రవి, పూజల ప్రసాద్, ఆలకుంట శోభన్, కాలేరు అఖిల్ మహర్షి, తోటలోహిత్ సాయి, గంగాధరి పుల్లయ్య, రుక్మాంగాదర్, మహమ్మద్ ఆదిల్, శ్రీకాంత్, కడలి సత్యనారాయణ, ఆర్. వి రమణ, ధరిమెళ్ల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ప్రాజెక్టు నీళ్లు ఇల్లందు నియోజకవర్గానికి అందాలి





భారీ ఎత్తున ర్యాలీ, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన టిఆర్ఎస్ శ్రేణులు

### ఇల్లందు తాసిల్దార్ కు వినతి పత్రం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** సీతారామ ప్రాజెక్ట్ నీటిని ఇల్లందు నియోజకవర్గానికి తీసుకురావాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీల వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ శ్రేణులు ఇల్లందు పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్,ఉద్యమ నాయకులు సిలువేరు సత్యనారాయణ,దేవిలాల్ నాయక్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఎస్ రంగనాథ్, లాల్ సింగ్, సురేష్ నాయక్ లు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతాంగ ప్రధాన సమస్య సాగునీరనీ,స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఒక్కటి సాగునీరు ప్రాజెక్టులు నెలకొల్పింది లేదనీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర కేసీఆర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్ట్, సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకాన్ని నెలకొల్పినారని అన్నారు. పదేళ్ల భారత రాష్ట్ర సమితి అధికారంలో దాదాపు 90 శాతం పనులు కూడా పూర్తి చేశారని, కానీ ప్రజలకు మాయమాటలు చెప్పి మార్పు అనే పెను భూకంపంతో అధికారంలోకి వచ్చిన మోసపూరిత కాంగ్రెస్ పార్టీ గత సంవత్సరం హంగు ఆర్భాటాలతో ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం నిజంగా మన దౌర్భాగ్యం అని అన్నారు. అయినప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజక వర్గాల రైతాంగానికి సాగునీరు అందించకపోవడం అనేది జల దోపిడి చర్య అని వీళ్ళు కేవలం ఖమ్మం జిల్లా వరకే మంత్రులా లేకపోతే రాష్ట్రం మొత్తానికి మంత్రులా అని ప్రశ్నించారు.ఒక ప్రాంతానికి పూర్తిగా అన్యాయం చేసి మరో ప్రాంతం వరకే నీటిని తరలించి పంట పొలాలను బీడు భూములుగా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గ రైతాంగానికి అందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీలోని 13 అంశాలను వంద రోజులలో అమలు చేస్తామని ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డులను పంచి ప్రజలను మోసం చేశారని,ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని ఆరు గ్యారెంటీలలోని 13 అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేయకపోతే ప్రజల పక్షాన నిలబడి పో ట్లాడుతామని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజలకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అందించే వరకు ఈ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మహిళా విభాగం, యూత్ విభాగం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 80 మందికి జరిమానా




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 80 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు సోమవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా పద్నాలుగు (14) మందిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పదిహేను మంది (15) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. టూ టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రతాప్ వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు (12) మంది ని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్లుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా అతను నేర%శీ% అంగీకరించి జరిమానా చెల్లించారడు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ . ఐ. పురుషోత్తం, తమ బృందంతో వాహన తనిఖీ చేస్తూ%శీ%డగా పదిహేను (15) మందిని ఆపి బ్రీత్ ఏనలైజర్ పరీక్షించగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి, జరిమానా చెల్లించారు. లక్ష్మీదేవి పల్లి ఎస్హెచ్ఓ జి.రమణారెడ్డి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా 12 మంది మీ పరీక్షించగా బ్రీతి ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినారని రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని జరిమానా చెల్లించారు. సుజాతనగర్ పగలు పరిధిలో ఎస్హెచ్ఓ రమాదేవి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా పన్నెండు (12) మంది ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరమును అంగీకరించి, జరిమానా లు చెల్లించారు.

# అమ్మ మాట అంగన్వాడి బాటను విజయవంతం చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే "అమ్మ మాట అంగనవాడి బాట" కార్యక్రమంలో అంగనవాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేని సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోనీ, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ, పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు. "స్వచ్ అంగనవాడి"లో భాగంగా అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామ పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ఆ కార్యక్రమానికి పిల్లల తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలన్నారు. ఈ సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని,అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అమృతం" పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేయాలన్నారు. విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. అదేవిధంగా ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించారు.మొదటి రోజున అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు, తల్లితండ్రులు సెల్ఫీలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పిల్లల తల్లితండ్రులచే ర్యాలీ నిర్వహించాలన్నారు. "స్వచ్ అంగనవాడి" లో భాగంగా అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకొని మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం లక్ష్యమని తెలిపారు.

# తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ నేతల నిరసన



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్)-** అశ్వాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని అశ్వాపురంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ ఆందోళన చేపట్టారు. హామీలతో పాటు నియోజకవర్గ రైతులకు వెంటనే సాగునీరు అందించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్, అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందూలాల్, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బలరాం నాయక్ పుట్టినరోజు వేడుకలు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దానియల్ ఆధ్వర్యంలో తలుత కేక్ కట్ చేసి బలరాం నాయక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడో వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, యువజన కాంగ్రెస్ నాయకులు సుమిత్ కోరి, ఐఎన్డిఎస్సి నాయకులు ఎస్.కె ఇమామ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ


**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం 12 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య చేయనున్నట్లు కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీ లలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల పట్టా (ప్రొసీడింగ్స్) పంపిణీ చేస్తారన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని సెక్రటరీలు, లబ్దిదారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ధర్నా



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను వెంటనే అమలు చేయాలని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టేకులపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం టేకులపల్లి మండల తాసిల్దార్ కుసమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజక వర్గానికి సాగునీరు ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, రైతుబంధు, రైతులకు సకాలంలో అందజేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ లక్కినేని సురేందర్ రావు, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మెర్ల. వరప్రసాద్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, నాయకులు చీమల సత్యనారాయణ, బానోత్ కిషన్ నాయక్, ముచ్చ. జయరాజు, లక్పతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గండుగులపల్లి గ్రామంలో కుంజా కోటేశ్వరరావు(థామస్ ) కుమారుడు రాహుల్– వినిష్ వివాహ రిసెప్షన్ వేడుకలో శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా మృతుని కుటుంబానికి రూ:15 లక్షలు ఎక్స్ గ్రేషియో చెక్కు

### అందజేసిన సింగరేణి సివిల్ అధికారులు,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కోవిద్ –19 లో కొత్తగూడెం కార్పొరేట్ రైటర్ బస్తీలో కరోనా బారిన పడి సివిల్ విభాగం కాంట్రాక్ట్ కార్మికుడు కొదురుపాక శ్రీనివాస్ మరణించగా,వారి కుటుంబ సభ్యులు పొదురుపాక రాజకుమారి వారి కుమారుడికి సోమవారం కార్పొరేట్ సివిల్ కార్యాలయం వద్ద సివిల్ డీజీఎం.పి రాజశేఖర్ ,గుర్తింపు కార్మిక సంఘం–ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎస్వీ రమణమూర్తి, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్ చేతుల మీదుగా రూ 15 లక్షల ఎక్స్ గ్రేషియో చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సివిల్ పిట్ సెక్రటరీ జే రమేష్,ఐఎన్ టియూసి నాయకులు పీతాంబరం, శ్రీనివాస్,ఆఫీస్ స్టాఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని రైతులకు సకాలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ టేకులపల్లి మండల తహశీల్దార్ కుఅఖిల భారత రైతు కూలీ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సోమవారం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ఎట్టి. నరసింహారావు, మండల నాయకులు గుగుతోతు. రాంచందర్ లుమాట్లాడుతూ, 2025 ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని , రకరకాల విత్తనాలు, ఎరువులు దుకాణాలలో ఏర్పాటు చేశారని, ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాల, కాదా, అనేది వ్యవసాయ అధికారులు గుర్తించాలని కోరారు. మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో దళారులు వచ్చి రైతులను మైసం చేస్తున్నారన్నారు . విత్తనాలు, ఎరువులపై కార్పొరేట్ బహుళ జాతి సంస్థల, గుత్తాధిపత్యం భారతదేశంలో వ్యవసాయ రంగానికి, పెను ముప్పుగా మారిందన్నారు. కార్పొరేట్ నుండి వ్యవసాయ రంగాన్ని ,కాపాడుకుందాం ,రైతాంగ రక్షణ కై, అఖిల భారత రైతు కూలీ సంఘం ఇచ్చే పోరాట పిలుపు లో, భాగస్వాములు కావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు. రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్, న్యూడేమెక్రసి మండల కార్యదర్శి కల్తీ. వెంకటేశ్వర్లు, వెంకట్రామ్,రాజు సజన్, నర్సింగ్, ధారవత్. భీక్య, పడిత్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలి

### 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

### తహసీల్దార్ కి మెమోరాండం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** సీతారామ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని బిఆర్యస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇచ్చిన పిలుపు మేరకు,నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టి, తహశీల్దారుకు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్బంగా బి ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు ఆరు గ్యారెంటీల అమలు నోచుకోకపోగా, సామాన్య ప్రజలను అష్ట కష్టాలను తెచ్చిపెడుతున్నదని విమర్శించారు. గత సంవత్సరం సీతారామ ప్రాజెక్టు ముఖ్యమంత్రి హంగు ఆర్భాటాలతో వచ్చి ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టు నుండి జిల్లాలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందలేదన్నారు. ఇది చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనమని, జిల్లాకు సీతారామ ప్రాజెక్టు సాగునీరు అందేలా, అలాగే 6 గ్యారంటీలు అమలు అయ్యేంతవరకు జిల్లాలో మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని కొనసాగిస్తే జిల్లా రైతుల పక్షాన సామాన్య ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం,మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు,నాయకులు దారా యుగుందర్,రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మన్ రావు,అబ్దుల్ జిన్న, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షులు సత్య,పాస్యం ప్రసాద్,వల్లెపు నాగేశ్వరావు, పాకనాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ,మహేష్, పండు, సాయి, శేషాద్రి, పండేటి శ్రీను,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీనివాసరావు, ధర్మ,మాజీ వార్డ్ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలి




సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ

**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ డిమాండ్ చేసారు. సోమవారం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోడం దుర్గమ్మ పాల్గొని మాట్లాడుతూ ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దమ్మపేట మండల తహసిల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ 12,వేలు వెంటనే ప్రతి వ్యవసాయ కూలీ అకౌంట్లో వేయాలని డిమాండ్ చేసారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి వ్యవసాయ కూలీలను గుర్తించిని వారికి ప్రత్యేకంగా ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి రూ 10 లక్షల కోట్లు కేటాయించి రోజు కూలికి రూ 600 లు చెల్లించాలన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు బీడీ గీత చేనేత వృద్ధులకు సంవత్సరానికి రూ 48 వేలు ఇస్తానని ప్రకటించారని గుర్తు చేసారు. వ్యవసాయ కూలీల అందరికీ ఇంటి స్థలం కేటాయించి ఇందిర పథకం లో నిర్మాణం చేపట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వ్యవసాయ కూలీలకు ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకా రమేష్, వాడే గిరి, సోయం రవి, సోయం శ్రీను, ఊకే సరస్వతి, కాక మహాలక్ష్మి, సుశీల, సున్నం నారాయణ, సోయం సీతారాములు, కొరస విజయ తదితరులు పాల్గొన్నారు.